www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

బుధవారం 12.02.2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- అధికారులు చర్యలు తీసుకోవాలి
- వినియోగదారులకు తక్కువ ధరకు
- ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్ ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలి
- ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్
- ఆన్ లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు
- ఆఫీస్ సమయంలోనే  బుకింగ్

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఫ్రీ

సీఎం రేవంత్ రెడ్డి



2లో



## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

4లో



3లో

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

కలెక్టర్ అభిలాష అభినవ్



## పాఠాలు బోధించిన కలెక్టర్

సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని తనిఖీ చేసిన సందీప్ కుమార్ ఝా

5లో

## ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దింపండి

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2లో

# ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాన్ని గద్దె దింపండి

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- బీజేపీ అభ్యర్థులను గెలిపించండి



**కలంజ్యోతి, నిర్మల్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం 14 నెలల పాలనలో అన్ని వర్గాల ప్ర జలను మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ ప్రభు త్వాన్ని గద్దె దించేందుకు బీజేపీ ఎంఎల్సి అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రం లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశా నికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, ముదోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ హాజరయ్యా రు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల పాలనలో నిరుద్యోగులకు ఏం చేసిందని ఈ ఎన్నికల్లో ఓట్లడు గుతారన్నారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు వాటిని అటకె క్కించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలనీ, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చాక దాట వేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉద్యోగులను సైతం ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని అన్నారు. పేస్కేల్, పీఆర్సీ వంటి అంశాల్లో ప్రభుత్వ ఉద్యోగు లను సైతం మోసం చేస్తున్నారన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులను కూడా ఈ ప్రభు త్వం పట్టించుకోవడంలేదు. పదవి విరమణ పొం దిన వెంటనే ఇవ్వాల్సిన డబ్బులు కూడా ప్రభుత్వం నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదన్నారు. పెన్షనర్లను సైతం ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నపుడు రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం పై ఎన్నో ఆరోపణలు చేశారని, ప్రభుత్వం లోకి వచ్చాక వాటిపై చర్యలు మాత్రం శూన్యమన్నారు. దీని బట్టి బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ఒకటేనని తెలుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుంభకోణాలు ఎప్పటికప్పుడు వెలికితీసి ప్రజల ముందుకు తెస్తూ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లతో బుద్ధి చెప్పాలని అన్నారు. పట్ట భద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, భాజపా ప్రజా గొంతుకకు బలం చేకూర్చాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయ ణ గౌడ్, అయ్యన్న గారి భూమయ్య, మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, అయ్యన్న గారి రాజేందర్, తో పాటు పట్టణ, మండలాల అధ్యక్షులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పట్ట భద్రులు తదితరులు పాల్గొన్నారు.



# కళాకారులను ఆదుకుంటాం

## బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**కలంజ్యోతి, నిర్మల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులపై శీతకన్ను ప్రదర్శిస్తోందని, తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక వారిని ఆదుకుంటామని నిర్మల్ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ కళలు, సాహితీ సంస్కృతి కవులు కళాకారుల సమ్మేళనంలో ఆయన హాజరై కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం, ఆ ప్రభుత్వం బాట లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్నా భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, వొడిసెల అర్జున్, జమాల్, చంద్ర కాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సాగర్ రెడ్డి, పతాని నర్సయ్య, విజయ్, గిల్లి విజయ్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఫ్రీ



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకను అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. సామాన్య వినియో గదారులకు తక్కువ ధరకు ఇసు క లభించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ బి ల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదే శించారు సీఎ రేవంత్ రెడ్డి. బ్లాక్ మార్కెట్ ను అరి కట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక మాఫియాపై ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్. అధికారులు ఇసుక రీచ్ ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచిం చారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షిం చేది లేదని ఆయన హెచ్చరిం చా రు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారు లను నియమించాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాలవారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్ప గించాలని, హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యత హైడ్రాకు అప్పగిం చాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతీ ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### 48 గంటల్లో చేరాలి..

అంతేకాకుండా..ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్ట మైన ఫెన్సింగ్ తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్ లు ఏర్పాటు చేయాలని సూచన.. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలి.. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి.. ఏరియాలవారీగా సమీప ఇసుక రీచ్ ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా సిస్టం ఉండాలి.. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్ర త్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి.. సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం జరిగేలా చూడాలి.. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలి.. ఆన్ లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులను చేయాలి. ఆఫీస్ టైమింగ్స్ లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలని, అక్రమరవాణాకు సహకరించే అధికారులపై వేటుతప్పదు. ఎవ్వరినీ ఉపేక్షించేది లేదు. అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తాం. పారదర్శకం గా అక్రమాలకు తావులేకుండా పర్మినెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలి' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

## కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యల పరిష్కారానికి మంగళవారం ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ, పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా భూ సమస్యలకు సంబంధించి అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా వెళ్లాలన్నారు. పోలీసు శాఖతో ముడివడి ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుకాసురులపై ఉక్కుపాదం

## పలుచోట్ల ఇసుక నిల్వలు స్వాధీనం

**కలంజ్యోతి, నిర్మల్ :** కొద్ది రోజులుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దృష్టి సారించిన పోలీసు శాఖ మంగళవారం ఇసుక అక్రమ నిల్వలపై దాడులు చేపట్టింది. నిర్మల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల స్వయంగా అక్రమ ఇసుక నిల్వలపై ఆకస్మికంగా దాడులు కొనసాగించారు. గాజుల పేట్, రాంనగర్, మంజులపూర్ ప్రాంతాల్లో అక్రమ ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, అర్బన్ తహసిల్దార్ రాజు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆన్ లైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ టీం, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. అనుమతులు లేకుండా జిల్లాలో వేర్వేరు ప్రాంతాలనుండి ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోచమ్మ ఆలయానికి కొత్త శోభ

- దాతల సహకారంతో పునర్నిర్మాణం
- ఆలయంలో పురాతన విగ్రహాలు
- కోరిన కోరికలు తీర్చే చాముండి అమ్మవారు





**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ముల్కనూరు పోచమ్మ దేవాలయానికి కొత్త శోభ సంతరించుకోనుంది. దాతల సహాయంతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామంలోని రోడ్డు ఎత్తు పెరగడంతో అమ్మవారి ఆలయం కిందికైంది. దీంతో వర్షం పడితే చెత్త చెదారం ఆలయం చుట్టూ కూరుకుపోయేది. గర్భగుడి ప్రధాన ద్వారం చిన్నది కావడంతో దర్శనం కోసం వెళ్లిన భక్తులు ఇబ్బందులు పడేవారు. గ్రామంలోని పెద్దలు, సబ్బండ కులాలు ఏకమై ఆలయాన్ని పునరుద్దరించాలని కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇప్పి వలనే ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని చాముండి (పోచమ్మ) అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**పోచమ్మ దేవత ప్రాశస్త్యం:**


వందల ఏళ్ల క్రితం కొంతమంది గ్రామస్తులు సాయంత్రం పూట తాటి కల్లు తాగేందుకు కొత్తపల్లి వైపుకు వెళ్లారు. అక్కడి కల్లు సేవించిన వారికి మత్తు ఎక్కువైంది. చీకటి సమీపించడంతో నడుస్తూ వెళ్తుండగా రోడ్డు పక్కన విగ్రహాలు కనిపించాయి. మత్తు ఎక్కువైన వారిలో ఒకరు విగ్రహాన్ని నెత్తిన పెట్టుకొని గ్రామానికి తీసుకువచ్చి అక్కడే పడుకున్నాడు. మరుసటి రోజు వేకువజామునే గ్రామస్తులంతా అతని చుట్టూ గుమిగూడారు. గ్రామానికి చెందిన బ్రాహ్మణ దొర ఇది పోచమ్మ దేవత విగ్రహం అని, ఆలయం నిర్మించాలని చెప్పడంతో ఊరంతా కలిసి ఆలయం నిర్మించి పండుగ జరుపుకున్నట్లు చెబుతారు. అప్పటినుండి ప్రతి ఏటా పోచమ్మ బోనాలు జరుగుతున్నాయి ప్రతీతి.

**పురాతన విగ్రహాలు:**

గర్భగుడిలో పోచమ్మ దేవత విగ్రహంతో పాటు నాగ శిల, వీరగల్లు, శిరస్సు లేని జైన తీర్థాంకరుడు విగ్రహాలు ఉన్నాయి. ఆలయం ఎదుట పాదాలు కనిపిస్తాయి. ఇక్కడ అతి పెద్ద జైన విగ్రహం ఉండగా పురావస్తు శాఖ అధికారులు కరీంనగర్ మ్యూజియానికి తరలించారు. అత్యంత ప్రాశస్త్యం కలిగిన పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆలయ నిర్మాణ నిర్వాహకులు కోరుతున్నారు.









# కైసర్‌నగర్‌లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

## కొలనుకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ లో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటుతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు గత ఏడాది నవంబర్ నెలలో కైసర్ నగర్ కు చెందిన సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మైనార్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షఫీ వారి మిత్రబృందం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి కి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విన్నవించగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి మంగళవారం నాడు ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ కొలను హనుమంతు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు ఎండి ఆజామ్ మొహమ్మద్ ఆసిఫ్ సమీర్ ఎండి జాఫర్ మహేందర్ ఎస్ కే ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఎఫ్ఎస్ఓలో వాగ్దేవి స్టూడెంట్స్ ప్రతిభ


**కలంజ్యోతి, మల్యాల :** గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పోటిపడి ఇండియాస్ ఫస్ట్ స్కిల్ బేస్డ్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో మల్యాల వాగ్దేవి స్టూడెంట్స్ ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన కస్తూరి సంతోష్ కుమార్, జూనియర్ విభాగంలో రెండో స్థానంలో నిలిచిన చర్లగడ్డం మన్విత్ రెడ్డి, అరె రామ్ చరణ్ లను పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించండి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు

**కలంజ్యోతి, మల్యాల :** అనేక అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు కోరారు. మంగళవారం ఆయన మల్యాలలో విలేఖర్లతో మాట్లాడారు. ప్రజాపాలన, రేషన్ కార్డు దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతుందని విమర్శించారు. ఇప్పటికైన ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, బీజేవైఎం అధ్యక్షుడు పిల్లి రాజశేఖర్, నాయకులు నీలం రవి, గౌతమ్ రాజు, పోరండ్ల మహేశ్, హర్షవర్ధన్, గవాస్కర్ పాల్గొన్నారు.



## రోడ్డును పనులు త్వరగా పూర్తి చేయాలి

### మంత్రి కోమటిరెడ్డికి కొలను వినతి

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు ను హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు ను పూర్తిచేయందున స్థానిక ప్రజలు ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

- పట్టభద్రుల నామినేషన్లలో 32 తిరస్కరణ
- ఉపాధ్యాయుల నామినేషన్లలో 1



**కలంజ్యోతి, జగిత్యాల :** మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 100 మంది నామినేషన్ వేయగా 32 మంది నామినేషన్లు వివిధ కారణాల చేత ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. సరైన ఫార్మాట్ లో ఉన్న 68 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 17 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది. 16 మంది నామినేషన్లు ఆమోదించారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరించారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్లోని ఆడిటోరియంలో నామినేషన్ వేసిన వారి సమక్షంలో నిర్వహించారు.




**నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ : పమేలా సత్పతి**

ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. అభ్యర్థులు నామినేషన్ల సమర్పించిన సందర్భంలో ఏవైనా లోపాలు ఉంటే గుర్తించి అభ్యర్థులకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసుకునేందుకు అవకాశం కల్పించామని అన్నారు. కొంతమంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. నియమ నిబంధనలను అనుసరించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని తెలిపారు. సరైన ఫార్మాట్లో సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం నామినేషన్ తీసుకునే తేదీల్లో హెల్ప్ డెస్క్ ను కూడా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అనంతరం అభ్యర్థుల నుండి అభ్యంతరాలు కోరారు. తిరస్కరణపై అభ్యంతరం వ్యక్తం చేసిన వారి సందేహాలను నివృత్తి చేశారు. తిరస్కరణకు గల కారణాలను వివరంగా అభ్యర్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ రామన్, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏవో నరేందర్, తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.


## వైభవంగా బ్రహ్మోత్సవాలు

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రంలోని శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో అంగరగవైభవంగా 49వ బ్రహ్మోత్సవాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య కొనసాగుతున్నాయి. మంగళవారం స్థాపిత దేవతల పూజ, వేద మాత గాయత్రి మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ వేడుకలను విక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, తిగుళ్ల విష్ణు శర్మ, భారత్, ఆంజనేయులు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## పంట చేనులో కొండచిలువ



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం తిమ్మరావుపేట గ్రామంలో మొక్కజొన్న చేనులో సందీప్ అనే యువరైతు పిండి చల్లడానికి వెళ్లగా చేనులో కొండచిలువ కనిపించింది. భయానికి గురైన రైతు గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామానికి చెందిన యువకుల సహకారంతో కొండ చిలువను పట్టుకుని, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దాంతోఅటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సరిత తన సిబ్బంది సహకారంతో కొండచిలువలు పట్టుకొని సమీప పాకాల అభయారణ్యంలో వదిలేస్తామని తెలిపారు.

# కలంజ్యోతి

5

బుధవారం 12.02.2025




# అభివృద్ధికి కేరాఫ్ జగిత్యాల

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**కలంజ్యోతి, జగిత్యాల :** ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాలను అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్స్ గా మార్చామని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడడం విస్మయం కలిగిస్తున్నదనీ విమర్శించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు, జగిత్యాల జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో బోర్నపల్లి వంతెన నిర్మాణం అయినప్పటికీ దాన్ని తెరపైకి తీసుకు వచ్చింది తానేనన్నారు. హైదరాబాద్ లో మినహా రాష్ట్రంలో జగిత్యాల లో 4వేల ఇళ్లు బీఆర్ఎస్ కేటాయించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో4వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాంది పలికింది తానేనని వివరించారు. ఇళ్లు లేని నిరుపేదలకు రెండు దశాబ్దాల క్రితం టీఆర్ నగర్ లో ఇళ్లు కేటాయించిన అని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద 4వేల ఇళ్లు మంజూరు చేయించిన, బీఆర్ఎస్ పాలనలో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్క ఎకరం కూడా భూమి సేకరించలేదు. కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థల సేకరణ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టామని, నూకపల్లీలో ప్రభుత్వ భూమికి అదనంగా మరో వంద ఎకరాల సేకరించి, ప్రతి లబ్ధి దారుడికి వారసత్వ హక్కుగా భూమి కేటాయించామని పేర్కొన్నారు. నూకపల్లీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాంది పలికానన్నారు. రొల్లవాగు నిర్మాణ వ్యయం రూ.60 కోట్ల నుండి 130 కోట్లకు పెరిగిందనీ రొల్లేవాగు మరో కాళేశ్వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విధాన పరమైన అభివృద్ధి మినహా చేసింది ఏమీ లేదన్నారు. జగిత్యాల ను అభివృద్ధికి కేరాఫ్ గా మార్చింది తానేన్నారు. ఎక్కడాలెనీ విధంగా జగిత్యాల లో ప్రత్యేకంగా జేఎన్టీయూ కాలేజీ, వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన న్యాక్ శిక్షణ కేంద్రం రీజినల్ ట్రెయింటింగ్ సెంటర్ ను జగిత్యాలలో ఏర్పాటు చేసిన అని గర్వంగా చెబుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అర్హతకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు. గత ప్రభుత్వం అమలు చేయలేని పథకాలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన పథకాలు కొనసాగిస్తూ, నూతన పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జగిత్యాల ను అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా మార్చిన నాయకుడికి అభివృద్ధి చేపట్టాలనే ఆలోచన ఉండాలన్నారు. మాటలు, విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# ఆటో బోల్తా

## 11 మందికి గాయాలు

**కలంజ్యోతి, వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆటో బోల్తా పడగా, గాయపడిన వారిని ఏరియా ఆస్పత్రి వేములవాడ తరలించారు. అందులో ఒకరికి తలకి తీవ్ర గాయం అవడం వల్ల కరీంనగర్ కి తరలించారు. మరొకరిని సిరిసిల్ల కి తరలించారు. మిగతా తొమ్మిది మందిలో ఇద్దరికీ ఎముకలు విరగగా వారిని ఆసుపత్రిలో ఉంచి వైద్యం చేస్తున్నారు. మిగిలిన ఏడుగురు చిన్న గాయాలు కాగా అందరికీ ఎక్స్ రేపు తీసి ప్రథమ చికిత్స చేసి పంపారు. జిల్లా వైద్యాధికారి డా. రజిత పరామర్శించారు. జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ ఝా క్షతగాత్రులకు అవసరమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూపెరిండెంట్ డా. పెంచలయ్య కి ఫోన్ చేసి వారికి అవసరమైన వైద్యం అందించాలని తెలియజేసారు. వైద్యులు డాక్టర్ పెంచలయ్య, డా.అనిల్, డా.చారి, డా. పరమేశ్వరి ఇతర సిబ్బంది సేవలు అందించారు.

# పాఠాలు బోధించిన కలెక్టర్

## సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని తనిఖీ చేసిన సందీప్ కుమార్ ఝా



**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం నర్మాల లోని తెలం గాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలిం చారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా విద్యార్థిను లతో విద్యాలయంలో ఏమైనా ఇబ్బం దులు ఉన్నాయా? ఇంకా ఏఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన, ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్

## విఘ్నేష్ జన్మదినం సందర్భంగా పంపిణీ

**కలంజ్యోతి, రుద్రంగి :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తాటికొండ గణేష్ జ్యోతి తనయుడు తాటికొండ విఘ్నేష్ నేత వయసులో చిన్నవాడైన గొప్ప ఆలోచనతో తన పుట్టిన రోజును జరుపు కున్నాడు. ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు విఘ్నేష్ పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ వేడుకలకు మాజీ వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య హాజరై విఘ్నేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఘ్నేష్ తండ్రి గణేష్ విద్యార్థులతో మాట్లాడారు. మన పాఠశాలలో చదువుతున్న పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో వస్తే రూ.10,000/ నగదు బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి 10/10 మార్కులు సాధించాలని సూచించారు. తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తెచ్చి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాంచరి రాకేష్, చిడబోయిన మహేష్, దాసరి శేఖర్, చుక్కల వినోద్, అల్లూరి రవితేజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.